అదే పరంగా బొంబాయి వంటి నగరాలలో ఒక వ్యక్తి స్వంత పాటి కలిగి ఉండడానికి వీలు కలిగించడానికి ప్రస్తుత యాజమాన్యం ఉద్యోగి క్రింద వీలుకాదు. అందువల్ల, ఆ ప్లాట్ మీద యాజమాన్యం లభించే విధంగా ఒక ముసాయిదా బిల్లు కూడా దూరాలోచించి, అక్కడ ప్రభుత్వ పరిశీలనకు మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఇతర రాష్ట్రాలకు పంపించినట్లు శ్రీ పాయ్ చెప్పారు. కార్పొరేషన్‌కు చెందిన నిధులలో 5. శాతం పంచడం పద్ధతి ప్రకారం పెట్టుబడి పెట్టగా. 35 శాతం గృహ నిర్మాణానికి. మంచినీటి సప్లయికి మొదలగునవి పోగా కార్యక్రమాలకు వినియోగిస్తారని. ఆయన చెప్పారు. ఈ సంవత్సరం ఉద్యోగులకు 60 కోట్ల రూపాయలు కొత్తగా అలవి నిర్ణయించినట్లు. అందులో 550 లక్షల రూపాయలు ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వడం జరుగుతుందని శ్రీ పాయ్ చెప్పారు

ముదుగుపాటి పాయిలు పొగర్యం పథకాలు ప్రారంభించడానికి ఈ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లోని నాలుగు మునిసిపాలిటీలకు కార్పొరేషన్ ఆర్థిక సహాయం చేసినట్లు అయిన చెప్పారు.

ఋణసేకరణ హక్కు ఉన్న అన్ని సంస్థలకు కూడా ఇంకా, ప్రభుత్వం హామీపై గ్రామీణ మంచినీటి సప్లయి ఎత్తకాలకు ఆర్థిక సహాయం చేసే సమస్యను కార్పొరేషన్ పరిశీలిస్తున్నదని శ్రీ పాయ్ చెప్పారు.

ప్రాంచి కార్యాలయాలు ఉన్న అన్ని ప్రాంతాలలో భూమి తనఖా ఋణాలు ఎత్తకం ప్రవేశపెట్టే విషయంకూడా కార్పొరేషన్ పరిశీలిస్తున్నట్లు అయిన చెప్పారు

గ్రూపు ఇన్సూరెన్సు పథకం ప్రవేశపెట్టాలనికూడా కార్పొరేషన్ ఎంచుకున్నదని. ఈ ఎత్తకం క్రింద ముగ్గురు వ్యక్తులు కలసి పాలసీ తీసుకొనవచ్చునని ఇందువల్ల ఉద్యోగి ఎవరైనా మరణించినట్లయితే ఎత్తకం ప్రకారం పాలసీ తీసుకొనే వీలుకలుగుతుందని శ్రీ పాయ్ చెప్పారు ఈ ఎత్తకాన్ని హైదరాబాద్‌లో ప్రవేశపెడతారు.

దేశంలోని 5 కోట్ల మంది ఉద్యోగులలో 3 కోటిమంది మాత్రమే బీమా చేయించుకున్నారని అయిన తెలియజేశారు

అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశం

సమితి కార్యదర్శి ఉథాంట్ చేర్పాటు

న్యూఢిల్లీ అక్టోబరు 21—పశ్చిమ ఆసియా, ఇండో-చైనా, ఇతర అంతర్జాతీయ సమస్యలను గురించి చర్చించడానికి సమితి కార్యదర్శి ఉ థాంట్ అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశాన్ని ఏర్

నక్సలైట్ సిద్ధాంతకర్త శ్రీ మనోరంజన్ రాయ్ అరెస్టు

పశ్చిమబెంగాల్ ఐ. జి. ప్రకటన

కలకత్తా, అక్టోబర్ 20— నక్సలైట్ సిద్ధాంతకర్త శ్రీ మనోరంజన్ రాయ్‌ను నిన్న హుగ్లీజిల్లా ఆరాంబేగ్ ప్రాంతంలో అరెస్టు చేసినట్లు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎస్. ఎం. మోహన్ వేడిక్కడ పత్రికల వారితో చెప్పారు.

మావో సాహిత్యాన్ని, మరి కొన్ని పత్రాలను ఆయన వద్ద స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తున్నది.

పశ్చిమ బెంగాల్‌లో 300 పోలీసు స్టేషన్ పరిధిలో పైరలెస్ సెట్స్ అమర్చుతున్నట్లు శ్రీ మోహన్ చెప్పారు. నక్సలైట్స్ దాడులలో మహిళలను ఉపయోగిస్తున్నారా? అని ప్రశ్నించగా, అట్టి వార్తలు తమకు ఇంత వరకు అందలేదని ఆయన చెప్పారు.

సైనిక, పౌర అధికారుల సమావేశం

పశ్చిమబెంగాల్‌లో సైనిక పౌర ఉన్నతాధికారులు వేడిక్కడ సమావేశమై రాష్ట్రంలో నక్సలైట్ దౌర్జన్య చర్యలను గురించి చర్చించారు.

ఈ సమావేశానికి హోం శాఖలో గవర్నర్ సలహాదారు శ్రీ ఎం.ఎన్. బసు అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో తాము శాంతి భద్రతల పరిస్థితిని గురించి సమగ్రంగా సమీక్షించామని చెప్పారు. కాని చర్చలను వెల్లడించడానికి శ్రీ బసు నిరాకరించారు.

ఫ్రాన్సు బ్యాంకి రేటు తగ్గింపు

పారిస్, అక్టోబర్ 20— ఫ్రాన్సు బ్యాంకి రేటును 7.5శాతంనుంచి ఏడుశాతంకు తగ్గించినట్లు వేడిక్కడ అధికార రీత్యా ప్రకటించారు.

"అష్టసూత్ర కార్యక్రమం అమలులో విఫలమైతే రాజీనామా చేస్తాను"

—యు. పి. ముఖ్యమంత్రి ప్రకటన

అలహాబాద్ అక్టోబర్ 20— సంయుక్త విధాయక్ దళ్ ఆమోదించిన అష్టసూత్ర కార్యక్రమాన్ని అమలు జరపడంలో విఫలమైతే తన పదవికి రాజీనామా చేయగలనని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ టి. ఎన్. సింగ్ నేడిక్కడ చెప్పారు.

సంయుక్త విధాయక్ దళ్ అధ్యక్షుడు జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఎస్. వి. డి. ప్రభుత్వం లక్ష్యాన్ని సాధించడంలో విఫలమైనదని అన్నారు. ఇందుకు కేవలం ముఖ్యమంత్రిని మాత్రమే కాదని. ఎస్. వి. డి లోని భాగస్వాములందరూ అందుకు బాధ్యత వహించవలసి వుంటుందని శ్రీ సింగ్ చెప్పారు.

స్వాతంత్ర్యం వచ్చి 23 సంవత్సరాలైనప్పటికీ దారిద్ర్యాన్ని నిర్మూలించలేక పోవడంపట్ల ఆయన విచారం వెలిబుచ్చారు.

సామాన్య ప్రజల స్థితిగతులను మెరుగు పరచడానికి చాలా తక్కువ కృషి జరిగినదని ఆయన అన్నారు.

తాను సామాన్య మానవుడనని, తన ఎరిమిత్రులు తనకు తెలుసునని శ్రీ సింగ్ చెప్పారు.

ఎమర్జెన్సీ కాలంలో అష్టసూత్ర కార్యక్రమాన్ని అమలు జరపడానికి తనశాయశక్తులా ప్రయత్నించగలనని, ఇందుకు ఎస్. వి. డి లోని భాగస్వాముల సహకారాన్ని తాను కోరుతున్నానని ముఖ్యమంత్రి చెప్పారు.

హరిజన సంక్షేమ పథకాలలో భాగంగా వ్యవసాయ కూలీల కాలనీలను ఏర్పాటు చేసే ప్రతిపాదన గురించి కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తిరువేంద్రం వార్త.

ఉత్తరప్రదేశ్‌లో విద్యార్థి సంఘాల సభ్యత్వం సమస్య

ఆర్డినెన్స్ రద్దు విషయం పరిశీలనకు ముఖ్యమంత్రి సుముఖత

లక్నో, అక్టోబర్ 20— రాష్ట్రంలోని విద్యార్థి సంఘాలలో నిర్బంధ సభ్యత్వాన్ని రద్దుచేసే ఆర్డినెన్స్ ఉపసంహరణను గురించి మంత్రివర్గం మొదటి సమావేశంలో పరిశీలించగలమని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ టి.ఎన్. సింగ్ వేడిక్కడ చెప్పారు.

ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ, మంత్రివర్గం ఎప్పుడు సమావేశం కావలసిన్నదీ మాత్రం చెప్పలేదు.

మంత్రివర్గం విస్తరణ త్వరలో జరగగలదని చెప్పారు కాని తేదీ మాత్రం చెప్పలేదు.

ఉప ముఖ్యమంత్రిని నియమించాలా? అవసరం లేదా అన్న విషయాన్ని గురించి తాను ఆలోచించడం లేదని ఆయన అన్నారు.

మంత్రివర్గం విస్తరణ జరిగిన తరువాత మంత్రివర్గం కొలి సమావేశం జరుగుతుందని శ్రీ టి. ఎన్. సింగ్ ఒక ప్రశ్నకు బదులు చెప్పారు.

రాష్ట్రానికి కేంద్ర సహాయం

ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రానికి ప్రణాళికతో సంబంధంలేకుండా అదనపు కేటాయింపులకోసం తాము కృషి చేయగలమని ముఖ్యమంత్రి చెప్పారు.

రాష్ట్రంలో వ్యవసాయ పరిశ్రమలను గణనీయంగా పెంపొందించడం ద్వారా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కృషి చేయవచ్చునని ముఖ్యమంత్రి అన్నారు.

యు.పి. అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు

శ్రీ కమలాపతి త్రిపాఠికి స్పీకర్ గుర్తింపు

లక్నో, అక్టోబర్ 20— ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీ నాయకుడుగా కొత్త కాంగ్రెసు లెజిస్లేచర్ వారి నాయకుడు శ్రీ కమలాపతి త్రిపాఠిని స్పీకర్ శ్రీ ఎ.జి. ఫారీ గుర్తించినట్లు అసెంబ్లీ సెక్రటేరియట్ వేడిక్కడ చెప్పారు.

పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ గిరిధారీలాల్ ప్రతిపక్ష నాయకునిపదవికి రాజీనామా చేయడంతో శ్రీ త్రిపాఠీని ప్రతిపక్ష నాయకునిగా నియమించారు. శ్రీ గిరిధారీలాల్ శ్రీ టి ఎన్. సింగ్ నాయకత్వాన ఏర్పడిన కొత్తమంత్రివర్గంలో మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో 151 మంది సభ్యులతో కొత్త కాంగ్రెసు పెద్ద పార్టీగా వుంది.

కేరళలో భారీ వర్షాలు

త్రివేంద్రంజిల్లాలో ఇద్దరి మృతి

మద్రాసు, అక్టోబర్ 20— ఇటీవల కురిసిన భారీ వర్షాలవల్ల కేరళలోని త్రివేంద్రం జిల్లాలో ఇద్దరు వ్యక్తులు మరణించారు. పాడుగున్న ఉన్న తమిళనాడులోని కన్యాకుమారి జిల్లాలో రోడ్ రోడ్లన పరి పైరు కొట్టుకుపోయింది.

త్రివేంద్రం జిల్లాలోని అన్ని నదులు, కాలువలు నాలుగు రోజులనుండి వరుసగా భారీవర్షాలు పడడంవల్ల పొంగి ప్రవహిస్తున్నాయి.

బెంగాల్ గవర్నర్ శ్రీ ధావన్

త్రివేంద్రం, అక్టోబర్ 20—కన్యాకుమారి వెళ్ళడానికి విన్ని ఇక్కడకు వచ్చిన పశ్చిమ బెంగాల్ గవర్నరు శ్రీ ఎస్. ఎస్. ధావన్ త్రివేంద్రంలో అగిపోయారు.

నాగర్‌కోయిల్ — కన్యాకుమారి మధ్య రోడు కొన్ని చోట్ల విరుగుపడిపోయినందున శ్రీ ధవాన్ నేడు కన్యాకుమారి వెళ్ళలేక పోయారు.

మైసూరు ప్రభుత్వం త్వరలోనే పిల్లలు మంచి దాదాపు పెయ్యిమందుల వేలిపికం బంగారమును వివిధలాను కొనుగోలుచేసి, వ్యవసాయదారులకు పంపిణీ చేయనున్నట్లు మంత్రి శ్రీ రాచయ్య ప్రకటించారు.

రాజర్స్ - గ్రోమికో చర్చలు సమాప్తి

గురువారం ఉదయం నిక్సన్‌తో సోవియెట్ రాయబారి సమావేశం

న్యూయార్క్, అక్టోబరు 20— అమెరికా విదేశాంగ మంత్రి విలియమ్ రాజర్స్, సోవియెట్ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికోల మధ్య సమావేశాలు ముగిశాయి.

సోవియెట్ విదేశాంగ మంత్రి శ్రీ గ్రోమికో గురువారం ఉదయం వాషింగ్టన్‌లో ప్రెసిడెంట్ నిక్సన్‌ను కలుసుకొంటారు.

ప్రెసిడెంట్ నిక్సన్‌ను ఆండ్రీగ్రోమికో కలుసుకొన్నప్పుడు పశ్చిమ ఆసియా, బెర్లిన్ సమస్యలను గురించి ప్రధానంగా చర్చించగలరని అనుకుంటున్నారు.

అయితే పశ్చిమ ఆసియా సమస్యపై రెండు పక్షాల మధ్య అభిప్రాయ భేదాలు అలాగే వున్నాయి.

సమితిలో అరబ్-ఇజ్రాయెల్ శాంతి సంధానాలను మోసంగా తిరిగి ప్రారంభించే విషయంలో ఏర్పడిన ప్రతిష్టంభన తొలగిలేదని అమెరికా అధికార వర్గాలవారు చెప్పారు.

నిక్సన్ విందు బహిష్కరణకు కొన్ని దేశాల యోచన

న్యూయార్క్, అక్టోబర్ 20— వైట్ హౌస్‌లో ప్రెసిడెంట్ నిక్సన్ శనివారం రాత్రి ఏర్పాటు చేయనున్న విందును బహిష్కరించాలని కొన్ని దేశాల ప్రతినిధులు యోచిస్తున్నారు.

జనరల్ అసెంబ్లీ 25వ వార్షికోత్సవాలలో పాల్గొనడానికి వస్తున్న కొంతమంది అధ్యక్షులను, ప్రధానులను నిక్సన్ ఈ విందుకు ఆహ్వానిస్తున్నారు.

బెంగుళూరు నగరం తీరులోవున్న ఒక వర్తకుని గృహంపుంచి సెంట్రల్ ఎక్సయిజ్ అధికారులు అక్టోబర్ 19 వ తేదీన వల్లు లక్షలరూపాయల విలువగల బంగారాన్ని స్వాధీనం చేసికొన్నారు.

"తిరిగి కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ విశ్వాసాన్ని పొందాలి"

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ దరోగా ప్రసాద్ రాయ్‌కి అధికార పక్షంలోని మూడు పార్టీల విజ్ఞప్తి

పాట్నా, అక్టోబర్ 20 —

మంత్రివర్గం సుస్థిరత విషయంలో ప్రస్తుత అనిశ్చిత పరిస్థితికి స్వస్తి చెప్పడానికి ముఖ్యమంత్రి శ్రీ దరోగా ప్రసాద్‌రాయ్ కొత్త కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ విశ్వాసాన్ని పొందాలని అధికారంలో వున్న ఫ్రంట్‌లోని మూడు పార్టీల నాయకులు కోరారు.

ప్రజా సోషలిస్టు పార్టీ సహాయ కార్యదర్శి శ్రీ వి. వి. ఠాకూర్, కోషితీదళ్ ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ నగీనాసింగ్, లోకతాంత్రిక్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ దేవ్ నారాయణ్ చౌదరి నేడు విడివిడిగా ప్రకటనలు చేస్తూ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వం నుంచి శ్రీ దరోగా ప్రసాద్‌రాయ్‌ని తొలగించవలసిందిగా కాంగ్రెసు శాసన సభ్యులు కోరిన పక్షంలో అస్థిర పరిస్థితి నెలకొనవచ్చని పేర్కొన్నారు.

ఈ అస్థిర పరిస్థితి దుష్ప్రభావం పరిపాలనపై ఎలుకున్నదనే వారు ఆ ప్రకటనలలో పేర్కొన్నారు.

తమ పార్టీ విశ్వాసాన్ని చూరగొనడానికి శ్రీ దరోగా ప్రసాద్‌రాయ్‌కి అర్హతలేదని వుంటలేనిన అవకాశంలేదని శ్రీ ఠాకూర్ అన్నారు.

ఇది అరకపోతే శ్రీ రాయ్‌పట్ల అధికారంలో వున్న ఫ్రంట్ నిర్ణయాలలో దురభిప్రాయం ఏర్పడగలదని ఆయన చెప్పారు.

తిరుగుబాటుదార్లకోర్కెను ముఖ్యమంత్రి పాటించాలని శ్రీ రామ్‌నగీనాసింగ్ చెప్పారు.

తమ పార్టీ కార్యవర్గం అక్టోబర్ 24 వ తేదీన ఇక్కడ సమావేశమై, రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి గురించి సమీక్షించగలదని ఆయన చెప్పారు.

"ఒకేసారి ఆరింటికి మించి చిత్రాలలో నటించరాదు"

ప్రధాన సినీ కళాకారులను కోరడానికి నిర్మాతల నిర్ణయం

బొంబాయి అక్టోబర్ 20 — ప్రధాన సినిమా నటులు అరిచేటిమీదటి సినిమాలలో నటించరాదని ఆదేశించడానికి భారతీయ చలనచిత్ర నిర్మాత సంఘం నిర్ణయించింది.

పిలిం ప్రొడ్యూసర్స్ గిల్డు, ఇండియన్ పిక్చర్ ప్రొడ్యూసర్స్ సంఘం సెంట్రల్ సర్క్యూట్ సినీ ఆసోసియేషన్ నిన్న రాత్రి ఇక్కడ సంయుక్త సమావేశం జరిపి ఈ మేరకు నిర్ణయం గైకొన్నవి.

ఈ సమావేశానికి సెంట్రల్ సర్క్యూట్ సినీ ఆసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ సతీష్ సింగ్ జైన్ అధ్యక్షతవహించారు.

ఈ నిర్ణయం వెంటనే అమలులోకి వస్తుంది నిర్మాతల సంస్థలు సినీ నటులతో చర్చించవలసి. తీర్మానాలు అమలుకు తగు యంత్రాంగాన్ని రూపొందిస్తారు

ఇది అత్యంత ప్రధానమైన నిర్ణయమని పేర్కొన్నారు. ప్రముఖ సినీ నటులు ఒకే సారి 12 నుంచి 15 చిత్రాలలో నటిస్తున్నారని పిలిం ప్రొడ్యూసర్స్ గిల్డ్ కార్యదర్శి శ్రీ ఆర్. వి. ఈశ్వరి చెప్పారు.

దీనివల్ల తరచ చిత్రాల నిర్మాణంలో నిర్మాతలు పెక్కు ఇబ్బందులను ఎదుర్కొనవలసివస్తోందని మాత్రమేకాక, వారు ప్రతిభావంతంగా నటించలేకపోతున్నారని నిర్మాతలు చెబుతున్నారు.

శ్రీ ఎ. ఎల్. శ్రీనివాసన్ హర్షం

సినిమాలలో ప్రధాన నటులు ఒకేసారి ఆరు చిత్రాలకు మించి నటించరాదని కోరడానికి భారత చలనచిత్ర పరిషత్ చేసిన నిర్ణయంపట్ల దక్షిణ భారత వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ ఎ. ఎల్. శ్రీనివాసన్ నేడు హర్షం వెలిబుచ్చారు.

ఆయన నేడొక ప్రకటన చేస్తూ అమెరికాలో ప్రధాన నటులు ఒకేసారి రెండుకంటే ఎక్కువ చిత్రాలలో నటించడానికి అనుమతించరని పేర్కొన్నారు.

విజయవాడలో వెలిదండ్ల హనుమంతరావు వర్ధంతి

లలిత సంగీతం-ఆటల పోటీల నిర్వహణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయవాడ అక్టోబర్ 20 — వెలిదండ్ల హనుమంతరావు కోతర పుడుసుడు. విరాదంబడు విద్యార్థినుడిని గ్రంథాలయ పితామహుడు శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య ఎంతటు స్వర్గీయ వెలిదండ్ల హనుమంతరావు 88 వ వర్ధంతి వారోత్సవ పథకు ప్రారంభిస్తూ పేర్కొన్నారు.

ఆయన వైద్య వృత్తి ఆధ్యాత్మిక తత్వంతో నిర్వహించారని అన్నారు గాంధి మహాత్ముని అసహాయ ఉద్యమంలో ఆయన ఆయన కొద్ది మందిలో ఆయన అగ్రగణ్యుడని అన్నారు హనుమంతరావు చేసిన సేవలేమైనా మనం అందరి పైదృష్టాంతమవుతాయని అన్నారు. వారి స్మృతి చిహ్నంగా మహోత్తరమైన గ్రంథాలయాన్ని స్థాపించడం సముచితంగా వున్నదని, వక్తలను పేర్కొనినవారు ధన్యులని శ్రీ ఎంతటు గారు పేర్కొన్నారు.

సాయంత్రం జరిగిన సమావేశానికి శ్రీ గెల్లి రాజగోపాలం అధ్యక్షత వహించారు.

డాక్టర్ కె. వీరయ్య స్వాగతం పలికారు. శ్రీయుతులు మామిడిపూడి సుబ్బారావు, కొడుగుడి రాజగోపాలరావు, శిరిపురం పుట్టకోటేశ్వరరావు, టి. వెంకటేశ్వరరావు ప్రభృతులు స్వర్గీయ హనుమంతరావు సేవలను కొనియాడుతూ ప్రసంగించారు.

ఉదయం జరిగిన కార్యక్రమానికి శ్రీ అయ్యంకి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. శ్రీ అరిదిరాల సత్యనారాయణ పథకు ప్రారంభించారు.

శ్రీ కొకరపర్తి భావన్నారాయణ శ్రీ కొత్త మాధవరావు ప్రభృతులు ప్రసంగించారు.

తొలుత శ్రీ వి. వి. ఎస్. శాస్త్రి స్వాగతం చెప్పారు. అనంతరం హనుమంతరావు భార్యాపిల్లలకు సభికులు శ్రద్ధాంజలి పాటించారు.

లలిత సంగీత పోటీలలో 45 మంది, జానపదగీత పోటీలలో 20 మంది బాలబాలికలు పాల్గొన్నారు. వారిలో ఎంపికైన ఇద్దరికి బహుమతులు అందజేశారు.

అస్సాంలో కొత్త మంత్రివర్గం

వచ్చే 30 వ తేదీ తరువాత నిర్ణయిస్తామని చౌదరి వెల్లడి

షిల్లాంగ్, అక్టోబర్ 20 — కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశం వచ్చే 30 వ తేదీన షిల్లాంగ్‌లో జరిగిన తరువాత అస్సామ్‌లో కొత్త మంత్రివర్గం విషయం తుది నిర్ణయం చేస్తారు.

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ఉప నాయకుడు శ్రీ మహేంద్రమోహన్ చౌదరి మ్యాడిలి మంచి నేటి మధ్యాహ్నం ఇక్కడకు తిరిగి వచ్చిన తరువాత ఈ విషయం తెలియజేశారు.

రాజధానిలో ఎదురైతో జరిపిన చర్చల స్వభావాన్ని గురించి వివరాలు వెలిబుచ్చలేదు అయితే ఆ వార్తలు రహస్యమైనవని చెప్పి చర్చల స్వభావాన్ని తెలియజేసుటకు నిరాకరించారు

వ్యవసాయ రంగంలో అణు సాంకేతిక విజ్ఞానం ఉపయోగం

ఢిల్లీలో గోష్ఠి ప్రారంభం

న్యూఢిల్లీ అక్టోబర్ 20 వ్యవసాయం, ఎరువులలో ఎదురయ్యే సమస్యలను అధిగమించడానికి అణు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించే విషయం గురించి ఎడిక్కడి శాస్త్రవేత్తలగోష్ఠిలో చర్చించారు

ఈ గోష్ఠికి ప్రారంభోత్సవం చేసిన కేంద్రవ్యవసాయ ఎరువులశాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్ మాట్లాడుతూ ఈ రంగంలో ఇటీవల సాధించిన విజయాలను గురించి తెలియజేశారు.

అస్సాంలో కొత్త మంత్రివరం

వచ్చే 30 వ తేదీ తరువాత నిర్ణయిస్తామని చౌదరి వెల్లడి

షిల్లాంగ్, అక్టోబర్ 20 — కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశం వచ్చే 30 వ తేదీన షిల్లాంగ్‌లో జరిగిన తరువాత అస్సామ్‌లో కొత్త మంత్రివర్గం విషయం తుది నిర్ణయం చేస్తారు.

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ఉప నాయకుడు శ్రీ మహేంద్రమోహన్ చౌదరి మ్యాడిలి మంచి నేటి మధ్యాహ్నం ఇక్కడకు తిరిగి వచ్చిన తరువాత ఈ విషయం తెలియజేశారు.

రాజధానిలో ఎదురైతో జరిపిన చర్చల స్వభావాన్ని గురించి వివరాలు వెలిబుచ్చలేదు అయితే ఆ వార్తలు రహస్యమైనవని చెప్పి చర్చల స్వభావాన్ని తెలియజేసుటకు నిరాకరించారు

అగ్నిప్రమాదంలో ఆరుగురు జౌళర్ల సజీవ దహనం

అమేఠి, అక్టోబర్ 20— పొరుగునున్న దక్షిణటోలీలో అమేఠి జిల్లాలో జరిగిన ఆకస్మికాగ్ని ప్రమాదంలో ఆరుగురు శాలువ నేయడం పరిశ్రమించినట్లు తెలిసింది కార్మాలయానికి వారిద్దరు చేర్చారు

ఈ అగ్నిప్రమాదంలో నంది పాకలు దగ్ధమైనవి. అవి నందిల నుంది నిరాశ్రయులైనారు అగ్నిప్రమాదానికి కారణం తెలియరాలేదు

బొంబాయిలోని జౌళి మిల్లు కార్మికుల సమ్మె

బోనస్ సమస్యపై

బొంబాయి అక్టోబరు 20— బోనస్ సమస్యపై కార్మికులు సమ్మె చేయడంవల్ల బొంబాయిలోని 60 జౌళి మిల్లులలోను 24 మిల్లులు నేడు మూసివేశారు ఎన్నెలను కాలం బోనసు ఇవ్వాలని కార్మికులు కోరుతున్నారు

మొత్తం సుమారు 45 వేల మందికి పైగా కార్మికులు ఎలిలోకి హాజరు కాలేదు రెండవ షిఫ్టులో మరి 40 వేలమంది పనికి హాజరు కాలేదు. సగరంలోని తొలి మిల్లులో మొత్తం రెండు లక్షల మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నారు.

అయితే అ ప్రాంత పరిధిలో నంపు ఉన్న ఎనిమిది రాష్ట్రాల, కాని, ప్రత్యేక కార్మిక సంఘాలకు చెందిన కార్మికుల మధ్య ఒక మిల్లు వద్ద ఘర్షణ జరిగినప్పుడు దానిని చెదర గొట్టడానికి పోలీసులు లాఠీలను ఉపయోగించవలసి వచ్చింది.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ అక్టోబర్ 17 వ తేదీన మాట్లాడుతూ ప్రజలకు వైద్య సౌకర్యాలు అందుబాటులో వుంచేటట్లు చూడడానికి విస్తారమైన ప్రణాళికను రచించవలసిందిగా డాక్టర్లను కోరినట్లు గుల్బర్గా వార్త

'అర్చకులు హైందవ సంస్కృతిని అనుసరించాలి'

రాష్ట్ర అర్చక కాంగ్రెసు సభలో శ్రీ రామలింగరాజు సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, అక్టోబరు 20— ఆంధ్ర రాష్ట్ర అర్చక కాంగ్రెస్ స్వర్ణోత్సవాలు తెనాలి జూనియర్ కళాశాల ఆవరణలో జరిగాయి

ట్రాన్సపోర్టు మంత్రి దేవాదాయ శాఖ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు, సత్యశ్రీ పంతులు వెంకటేశ్వరరావు పద్మావతీ పరిణయ జగదాచార్య, కాంచీపురం ఆనంద గాంధర్వస్వామి మహాసభ ఆవరణకు రథంపై వచ్చారు

తెనాలి మునిసిపల్ చైర్మన్ శ్రీ బండ్ల పుల్లయ్య రథసారథిగా వ్యవహరించారు. మహాసభకు శ్రీ వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

శ్రీ వెలిగళ్ళ సత్యనారాయణ వక్తకావిష్కరణ కావించారు. మధుర ఘనాపాఠీ వెంకట్రవదనం గానించారు. పండితులు వైష్ణవ గజ్జ అలపించారు. అర్చక కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ టి. రామాచార్యులు స్వాగతోపన్యాసం గావించారు.

శ్రీ ఆనంగాచార్యస్వామి, శ్రీ రామలింగరాజుకు "వేదాగమ ప్రతిష్ఠానక బిరుదాన్ని ఇచ్చారు.

ఎండోమెంట్స్ ప్రధాన కమిషనర్ శ్రీ కె. వాసుదేవరావుకు, శ్రీ అచార్యులు "వేదాగమోద్ధారకుడు" అనే బిరుదు ఇచ్చారు.

రాష్ట్ర అర్చక కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ డి. వి. రంగనాథాచార్యులు సభలో ప్రసంగిస్తూ, 36 421 ఎకరాల మాగాణి భూమి, 2. 47,165 ఎకరాల మెట్ట భూమి ఆంధ్రప్రదేశ్‌లోని దేవాలయాల క్రింద వుందని, రాష్ట్రంలో దేవాలయాల ద్వారా 85 48 99 169 రూపాయలు ఆదాయంగా వస్తున్నదని, 2 61 71 111 రూపాయలు దేవాలయాలకు దక్షిణగా వస్తున్నదని, రాష్ట్రంలో 21,477 దేవాలయాలు వున్నాయని తెలియజేశారు.

దేవాదాయ మంత్రి అర్చకులకు ఏనలేని సహాయం చేశారని, అయితే ఆయన కలిగించిన సమస్త ప్రయోజనాలను, కొనాడుచున్నారని అన్నారు. అర్చకులు ప్రదేశ్యం నెరవు 150 రూపాయల జీతం ఇవ్వ విన్నయించిందని ఆయన పేర్కొంటారు.

శ్రీ టి. రామాచార్యులు ప్రసంగిస్తూ రాష్ట్రంలోఎనిమిదిలక్షల మందిఅర్చకులున్నారని, దేవాదాయ ధర్మాదాయ భూములకు కౌలారీ చట్టం వర్తించనందున మంత్రి ప్రయత్నించాలని, వారిపై సమస్త హక్కులు అర్చకులకే చెందేట్టు చూడాలని అన్నారు.

అసమ కాస్త్రాల ప్రకారం అర్చకులు తమ పదవులను నిర్వహించాలని, వారిహక్కులకై అందరంటూ పోరాడడానికి సిద్ధంగా వున్నారని శ్రీ పంతులు వెంకటేశ్వరరావు పేర్కొనారు.

దేవాదాయ మంత్రి శ్రీ రామలింగరాజు ప్రసంగిస్తూ ప్రజలచే ఒకప్పుడు అర్చకులు గౌరవింపబడినారని, కాని నేడు వారికి ప్రజలలో అంతగా గౌరవం లేదని అన్నారు. అర్చకులు ఇతర సంస్కృతులను పేరుకున్నారని, వారు హైందవ సంస్కృతిని మాత్రమే అనుసరించాలని, అందుకు అనుగుణ్యమైన వేష భాషలను కలిగి వుండాలని హితవు పలికారు.

దేవాలయాలలో అర్చకులుగా పనిచేస్తున్నప్పుడు అందుకు అవసరమైన పవిత్రతను వారు తప్పక పాటించాలని ఆయన సూచించారు. అర్చకుల యోగక్షేమం కొనసాగేలా చట్టాన్ని అమలులోకి తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు.

అర్చకులకు పునశ్చరణ తరగతులు ప్రారంభించనున్నట్లు ఎండోమెంట్ కమిషనర్ తెలియజేశారు శ్రీ రంగనాథాచార్యులు వందన సమర్పణ చేశారు.

"హరిజనులకు రాష్ట్ర రాజకీయాలలో స్థానం లేకుండా చేయాలి"

ప్రజాస్వామ్య పరిరక్షణకు శ్రీ అజయ్ ముఖర్జీ విజ్ఞప్తి

కలకత్తా అక్టోబర్ 20—రాష్ట్ర రాజకీయాలనుంచి మార్క్సిస్టు పార్టీని లేకుండా చేయాలని బంగ్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అజయ్ ముఖర్జీ నేడు సిద్ధాంత పార్టీలను విజ్ఞప్తి చేశారు.

ప్రధాని శ్రీమతి గాంధీతోను, ఇతర అధికార కాంగ్రెస్ నాయకులతోను చర్చలు జరిపిన అనంతరం శ్రీ ముఖర్జీ ఢిల్లీనుంచి ఇక్కడకు తిరిగివచ్చిన తరువాత దండం విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ విజ్ఞప్తి చేశారు. రాజకీయ రంగంనుంచి మార్క్సిస్టులను తరిమివేయడం అవసరమని లేకపోయినట్లయితే రాష్ట్ర ప్రజల పతనం ప్రమాదంలో పడుతుందని ఆయన అన్నారు.

అధికార కాంగ్రెస్‌లో సరిపోని సిద్ధాంత పరాయణులు పాల్గొనకపోతే ఎన్నికలలో చేపట్టిన ప్రతిపాదన వచ్చే ఎన్నికలలో పశ్చిమ బెంగాల్‌లో మార్క్సిస్టులను అధికారంలో రాకుండా చేయడానికి తోడ్పడుతుందని తాను ఆశిస్తున్నట్లు శ్రీ ముఖర్జీ చెప్పారు.

ఎన్నికలు బెంగాల్‌లో ఎప్పుడు జరుగుతాయని అడిగిన ప్రశ్నకు 1971 లో ఎన్నికలు జరిగేది లేదనీ సమంజసమైన చిరకాలు ఒకసారైనా పూర్తి ఏర్పడుతుందని శ్రీ ముఖర్జీ చెప్పారు.

కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన ఉన్న ఎనిమిది పార్టీల సంయుక్త ప్రభుత్వం పదవీ కాలం పూర్తి కాకుండా పోయినందుకు ఆ పార్టీ నాయకులు పశ్చాత్తాపపడుతున్నారని ఆయన అన్నారు.

తమ పార్టీ ఎన్నికలలో 45 మంది అభ్యర్థులను నిలబెట్టగా 20 మంది విజయం సాధించారని, వారిలో ఎక్కువ మంది పార్టీ ఫిరాయించారని ఆయన అన్నారు.

రాష్ట్ర వ్యవసాయ సమ్మేళన సంఘ అధ్యక్షుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 20—విద్యుత్ బోర్డు వ్యవసాయదారులు వినియోగించే విద్యుత్ రేటు యూనిట్ అరు పైసల నుంచి ఎన్నెండు పైసలకు కనీసపు ఛార్జి 25 రూపాయలనుంచి 50 రూపాయలకు, మీటరు అద్దె 1.50 రూపాయలనుంచి 4.50 రూపాయల వరకు పెంచినందుకు ఆంధ్రప్రదేశ్ కిసాన్ సమ్మేళనం అధ్యక్షులు శ్రీ పి. రాజగోపాలనాయుడు నేడు ఇక్కడ విమర్శించారు

విద్యుత్ పంపుదలలేక్కు లోబడి వ్యవసాయదారులదగ్గర నుంచి తీసుకొన్న ఒప్పందానికి విరుద్ధమని ఆయన అన్నారు

హనుమంతరావు చేసిన సేవలేమైనా మనం అందరి పైదృష్టాంతమవుతాయని అన్నారు. వారి స్మృతి చిహ్నంగా మహోత్తరమైన గ్రంథాలయాన్ని స్థాపించడం సముచితంగా వున్నదని, వక్తలను పేర్కొనినవారు ధన్యులని శ్రీ ఎంతటు గారు పేర్కొన్నారు.

సాయంత్రం జరిగిన సమావేశానికి శ్రీ గెల్లి రాజగోపాలం అధ్యక్షత వహించారు.

డాక్టర్ కె. వీరయ్య స్వాగతం పలికారు. శ్రీయుతులు మామిడిపూడి సుబ్బారావు, కొడుగుడి రాజగోపాలరావు, శిరిపురం పుట్టకోటేశ్వరరావు, టి. వెంకటేశ్వరరావు ప్రభృతులు స్వర్గీయ హనుమంతరావు సేవలను కొనియాడుతూ ప్రసంగించారు.

ఉదయం జరిగిన కార్యక్రమానికి శ్రీ అయ్యంకి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. శ్రీ అరిదిరాల సత్యనారాయణ పథకు ప్రారంభించారు.

శ్రీ కొకరపర్తి భావన్నారాయణ శ్రీ కొత్త మాధవరావు ప్రభృతులు ప్రసంగించారు.

తొలుత శ్రీ వి. వి. ఎస్. శాస్త్రి స్వాగతం చెప్పారు. అనంతరం హనుమంతరావు భార్యాపిల్లలకు సభికులు శ్రద్ధాంజలి పాటించారు.

లలిత సంగీత పోటీలలో 45 మంది, జానపదగీత పోటీలలో 20 మంది బాలబాలికలు పాల్గొన్నారు. వారిలో ఎంపికైన ఇద్దరికి బహుమతులు అందజేశారు.

అగ్నిప్రమాదంలో ఆరుగురు జౌళర్ల సజీవ దహనం

అమేఠి, అక్టోబరు 20— పొరుగునున్న దక్షిణటోలీలో అమేఠి జిల్లాలో జరిగిన ఆకస్మికాగ్ని ప్రమాదంలో ఆరుగురు శాలువ నేయడం పరిశ్రమించినట్లు తెలిసింది కార్మాలయానికి వారిద్దరు చేర్చారు

ఈ అగ్నిప్రమాదంలో నంది పాకలు దగ్ధమైనవి. అవి నందిల నుంది నిరాశ్రయులైనారు అగ్నిప్రమాదానికి కారణం తెలియరాలేదు

బొంబాయిలోని జౌళి మిల్లు కార్మికుల సమ్మె

బోనస్ సమస్యపై

బొంబాయి అక్ట

రాయలసీమలో ప్రగతి పథకాల అమలుకు ధనసహాయం

కేంద్రానికి శ్రీనివర్తి వెంకటసుబ్బయ్య విజ్ఞప్తి

వింధ్యాల అక్టోబరు 21 తరచు వర్షాభావముల్ల రుదువుకాదుకాలతో మునిగి పోతున్న రాయలసీమ ప్రాంతం అభివృద్ధికి ప్రభుత్వం పూనుకుని సమగ్ర చర్యలు తీసుకొనకుండా ఇంకా ఉపేక్షించడం జరిగితే ఈ ప్రాంతం ప్రజలు ఉగ్రతరంతో రెచ్చిపోయి పోరాటాలు ప్రారంభించే పరిస్థితి ఏర్పడే ప్రమాదం ముంచుకు వస్తుందని కాసనమండలి సభ్యులు శ్రీనివర్తి వెంకట సుబ్బయ్య ఈ నెల 15 న ఇక్కడ జరిగిన రోటరీ క్లబ్ సభ్యుల సమావేశంలో ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.

స్థానిక రోటరీ క్లబ్బులో గత 15 వ తేదీన జరిగిన సమావేశంలో శ్రీ వెంకట సుబ్బయ్య ప్రసంగిస్తూ రాయలసీమ పూర్తిగా వెనుకబడిన ప్రాంతమని, దీని అభివృద్ధికి కృషి జరుగుతుందని, ప్రాంతీయ వ్యత్యాసాలను తొలగించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని ప్రభుత్వాధినేతలు చెబుతూనే వున్నారని, కాని ఇప్పుడు హామీలు ఇంకా కార్యరూపం దాల్చకుండావున్నాయని అన్నారు. రాయలసీమ అభివృద్ధిబోర్డును అప్పగించిన పనులు సరిమితంగావున్నాయని అని ఈ ప్రాంతం అభివృద్ధి కార్యక్రమాల అమలుకు పరిశోధన, అధ్యయన చేయాలని ప్రభుత్వం మంజూరుచేయాలని శ్రీనివర్తి వెంకటసుబ్బయ్య వ్యక్తంచేశారు. రాయలసీమ 10 సంవత్సరాలలో సర్వతోముఖంగా అభివృద్ధి చెందడానికి నిర్దేశించిన ప్రగతి పథకాలు అమలుకు కనీసం నాలుగువందల కోట్ల రూపాయలు కావలసివున్నాయని, ఈ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వమే సమకూర్చాలని ఆయన చెప్పాడు ఈ కార్యక్రమాలు అమలు పూర్తి అయితేనే రాయలసీమ ప్రాంతం కరువుకాటకాలనుంచి శాశ్వతంగా విముక్తి పొందడానికి వీలేర్పడుతుందని శ్రీ వెంకటసుబ్బయ్య తెలిపారు. సమావేశానికి రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ వి. తిరుమలరావు అధ్యక్షత వహించాడు శ్రీ టి. ఎర్రయ్యగుప్త వందన సమర్పణ చేశారు.

రోడ్డు ప్రమాదంలో బాలిక దుర్మరణం

కృష్ణాదేవం, అక్టోబరు 21. మొన్నరాత్రి అమ్మమ్మకి పడుకు తీసుకువెడుతున్న ఒకలారీ వైరాఎది ఒక బాలికను దూసుకు పోగా బాలిక అక్కడిక్కడ మృతి చెందినది. పోలీసులు లారీ డియువరును నిర్బంధించి కేసు రికార్డు చేశారు. ఈ సంఘటనపై పోలీసు దర్యాప్తు జరుగుతున్నది.

బహుదూర సముద్రంలో సాహసం

గత ఆదివారం సర్పవరం తీర గ్రామంలో మండి సలగుడు పన్నెండు ఏళ్ళు ముందుగానే రెడ్డిమోలో ప్రసారంచబడిన 36 గంటల వరకు పోగొనుచు క్రమ్ముకొనును అని హెచ్చరిక వార్త తెలియక తమ నాటు దోనియందు సముద్రంలోకి వెళ్ళారి వాళ్ళు ఒడ్డుమీద 30 మైళ్ళ దూరం సముద్రంలోకి వెళ్ళిన తరువాత దిడుమెన పొగమంచు వాళ్ళ నావరించింది. మంచు కప్పిన కిరణ మయమైన సముద్రంలో దారి, ఊహా జ్ఞాన హీనమైన దువల్ల వారు తిరిగి వచ్చుటకు అవలంబించిన ధైర్యమైన యత్నములు భంగమైనవి అధైర్యపడుండా సామాన్యంగా అధికారులచేత అవలంబించబడే పద్ధతి పద్ధింగావుండే రక్షణ చర్యలు యత్నములు సంగతి పూర్తిగా తెలిసియున్న వారగట్టవడం సముద్రంలోకి పోవునప్పుడు పర్వదా తమ వెంట గొనిపోయే ఎస్కిలా టార్చిల వెలుగులతో అన్ని వైపులకు ఎస్. ఓ. ఎస్. సంజ్ఞలను తెలియజేశారు. ఈ సంగతి తెలిసిన మెరైన "ఆంధ్రజ్యోతి" విలేకరి.

మునిసిపాలిటీల ఆర్థిక పనరుల పెంపుదల

మార్గాన్వేషణకు అధికారిని నియమిస్తారని నెల్లూరు సభలో ఉప ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) నెల్లూరు, అక్టోబరు 21—

రాష్ట్రంలోని మునిసిపాలిటీల ఆర్థిక పనరులను పెంపొందించడానికి అవసరమైన మార్గాలను సూచించేందుకు ప్రభుత్వం ఒక అధికారిని నియమించ తలపెట్టినట్టు నెల్లూరు సభలో ప్రసంగిస్తూ ఉప ముఖ్యమంత్రి శ్రీ నరసింగరావు తెలియజేశారు.

నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ వారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి మొన్న పౌర సన్మానం చేశారు పురపాలక సంఘ కార్యాలయ ఆవరణంలో జరిగిన ఈ సన్మాన సభకు శ్రీ అసం వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు.

ఉపాధ్యక్షులు శ్రీ మహమ్మద్ హైదరీ ఉప ముఖ్యమంత్రికి నిజ పీ ఎ.లం సమర్పించారు. ఆర్థిక పనరుల లేమివలన నెల్లూరు పురపాలక సంఘం ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నదని ఎర్రబాలంలోని మేజర్ రోడ్డును దాగుచేయడానికి అవసరమైన పది లక్షల రూపాయలను స్పెషల్ గ్రాంట్లుగా ప్రభుత్వం మంజూరుచేయాలని ఆయన కోరాడు

మునిసిపాలిటీలు నిర్వహిస్తున్న వెకంతరీ స్కూళ్ళకు నూరుశాతం గ్రాంటులు మంజూరు చేయాలని, కృష్ణానట్నం రోడ్ నాగులమిద్దె రోడ్ లెవెల్ క్రాసింగ్ వద్ద ఓవరి బ్రిడ్జి నిర్మాణానికి నిధులు అవసరమని, పొట్టి శ్రీరాములు విగ్రహం వద్దనుంచి గాంధి విగ్రహం వరకు వున్న రోడ్డు నిర్మాణాన్ని రోడ్లు- బిల్డింగులు శాఖవారి చేపట్టాలని ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు

నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ తన కిచ్చిన పౌర సన్మానానికి శ్రీ నరసింగరావు అభినందించారు.

తనకు సమర్పించిన మెమొరాండాకి సమాధానమిస్తూ కృష్ణానట్నంరోడ్డు, నాగుల మిద రోడ్డు లెవెల్ క్రాసింగ్‌లవద్ద అండర్ పాస్ బ్రిడ్జిలను మంజూరుచేయాలనని శ్రీ నరసింగరావు హామీ ఇచ్చారు.

శ్రీ పుట్టా బ రామిరెడ్డి వందన సమర్పణ గావించారు

అనంతరం నెల్లూరు జిల్లా పరిషత్ సభ్యుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు పంచాయతీరాజ్ అంగీకరించారని, కాబట్టి ప్రతి దిన్న నివసాయికి ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూడకుండా ప్రజలు చొరవతో తమ ప్రాంతాలను అభివృద్ధి చేసుకొనడానికి కృషి చేయాలని అన్నారు.

సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి శ్రీ అసం సంజీవరెడ్డి సమావేశంలో మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని అమ్మడానికి వీలుగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంకొల్పనందిస్తూ చెప్పారు.

జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ ఎం. గోపాల కృష్ణారెడ్డి ఉపముఖ్యమంత్రి సన్మానపత్రం సమర్పించారు. సోమశిల ప్రాజెక్టు కాలువలు, గుండ్లకమ్మ ప్రాజెక్టును త్వరలోనే పూర్తిచేయడానికి ప్రభుత్వంసహాయం చేయాలని జిల్లా పరిషత్‌లో ఎన్నికైన ఉపాధ్యాయుల జీతాలు 27 లక్షల 66 వేల రూపాయలు ప్రభుత్వంనుంచి రావలసి వున్నాయని వాటిని వెంటనే మంజూరు చేయాలని కోరారు

కొట సంచాయతీ సమితి చైర్మన్ శ్రీ ఎన్ శ్రీనివాసులు రెడ్డి కూడా మాట్లాడారు. శ్రీ పరందామరెడ్డి వందన సమర్పణ గావించారు.

నక్కవాని కోనేరులో చేపలు పట్టే హక్కు వేలంపాట

నాలుగువేలు ఆదాయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, అక్టోబర్ 21— పిఠాపురం పంచాయతీ సమితికి చెందిన మల్లవరం గ్రామ పంచాయతీలోని నక్కవాని కోనేరులో చేపలు పట్టుకొనే హక్కును 1970-71 సంవత్సరానికి వేలం పేయగా వెలగుపేల నాలుగువందల రూపాయల మేరకు ఆదాయం వచ్చింది. అంతకు ముందు సంవత్సరం జరిగిన వేలంపాటవల్ల 640 రూపాయలు మాత్రం ఆదాయం వచ్చినట్లు పంచాయతీ సమితి మత్స్య పరిశ్రమల పర్యవేక్షణ అధికారి శ్రీ వైరమణరావు తెలియచేశారు సమితి లోని గ్రామపంచాయతీల ఆదాయంకూడ పెరిగిందని ఆయన చెప్పాడు.

జిల్లా విద్యా శాఖాధికారికి వీడ్కోలు

తూర్పు గోదావరిజిల్లా విద్యా శాఖాధికారిణి కుమారి డబ్లుఖానమ్ పదవీ విరమణ చేస్తున్న సందర్భంలో జిల్లాలోని స్కూళ్ళ డిప్యూటీ ఇన్స్పెక్టర్లు విద్యావిస్తరణాధికారులు ఆమెకు సన్మానం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంలో ఇక్కడి జరిగిన అభినందన సభకు పి. ఆర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ బి వి పంచమరావు అధ్యక్షత వహించాడు. సభలో పర్వత శ్రీ ఎం వి. శ్రీహరిరావు, రాజారత్నం కుమారి థామస్ పరిపాలన దక్షతను ప్రస్తావించి ఆమెకు అభినందనలు తెలిపారు కుమారి థామస్ తనకు జరిగిన గౌరవానికి అభినందనసమాధానం చెప్పారు. శ్రీ ఎం. వి. శ్రీహరిరావు వందన సమర్పణ చేశారు.

కాకినాడ కాలేజి విద్యార్థుల హాస్టల్‌లో బుక్ బ్యాంకి

స్థానిక కాలేజి విద్యార్థులకోసం ఇక్కడ ఏర్పాటైన గవర్నమెంటు హాస్టల్‌లో ఇటీవల జరిగిన సమావేశంలో తూర్పు గోదావరి జిల్లా కలెక్టరీ శ్రీ ఎల్ మాలకొండయ్య ప్రసంగిస్తూ అమ్మన్యూనతా భావాన్ని విప్పి రించి కులమతతత్వాలను అతీతంగా వ్యవహరించవలసిందని, విశాలదృక్పథాన్ని పెంపొందించు కొనవలసిందని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. క్రమశిక్షణ పాటించవలసిందని ఆయన వారిని కోరారు.

హాస్టల్ ఎర్పాటులను మెరుగుపరచడానికి పత్తర ఎర్పాటు తీసుకొనడం జరుగుతుందని జిల్లాకలెక్టరు హామీ ఇచ్చారు. హాస్టల్‌ను, వరిసరాలను శుచి శుభ్రతతో వుంచవలసిన బాధ్యత ఆ హాస్టల్ వుంచివారిదేనని ఆయన చెప్పారు ఇతరులమీద ఆధారపడి కుంటూ కష్టపడి వృద్ధిలోకి రావలసిందని విద్యార్థులకు హితవు చెప్పారు. తర్వాత కలెక్టరు శ్రీ మాలకొండయ్య హాస్టల్‌లో ఏర్పాటైన బుక్‌బ్యాంకిని ప్రారంభించి రేడియో పెట్టెను బ్యూరో చేశారు.

అంతకుముందు జిల్లా వాంఛిక పంచాయతీ శాఖాధికారి శ్రీ ఎ రామ కొండయ్య పనిచేసిన వారికి స్వాగతం చెప్పారు. శ్రీ పి. ఎస్ మూర్తి కలెక్టరుకు స్వాగతం చెప్పి ఆయనకు మెమొరాండం సమర్పించారు. సమావేశానికి డి ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ బి వి పంచమరావు అధ్యక్షత వహించారు సభలో శ్రీ జ్ఞానానందకవి, పర్వత శ్రీ వి మోహన్‌రావు, వి. సత్తిరాజు (విద్యార్థులు) ప్రసంగించారు. శ్రీ జి. అప్పారావు వందన సమర్పణ చేశారు.

కోరుకొండ సర్పంచ్ ఎన్నిక

కోరుకొండ అక్టోబరు 21— తూర్పు గోదావరి జిల్లా కోరుకొండ పంచాయతీ సర్పంచ్ శ్రీ వసువులేటి నరసింహారావు (అప్పారావు) గుండెజబ్బుతో హఠాత్తుగా మరణించినందున ఆయన ఎన్నికయిన ఏడవ వార్డులో తిరిగి సభ్యులుగా ఇటీవల శ్రీ మరంగంటి వెంకటరావు పరసింహారావులు ఎన్నికయ్యారు.

మరల ఇటీవల జరిగిన ఎన్నికలలో శ్రీ బాలా సూర్యయ్య ప్రెసిడెంటుగా ఎన్నికయారు.

శ్రీ బాలా సూర్యయ్యకు ఆరు ఓట్లు ప్రత్యర్థి శ్రీ కపిలరాయ సీతారామారావుకు అయిదు ఓట్లు వచ్చాయి.

శ్రీ చూరగ్గా వేసిన శ్రీ గోకరకొండ రామకృష్ణారావు ప్రతివాదిగా ఉన్నప్పుడు (శ్రీ శేషం శ్రీనివాసమూర్తి జరపవిధాలు

ఎంపికలో అధికారిగా మహమ్మద్ ఇస్మాయిల్ వ్యవహరించారు

సర్వశ్రీ మరిపెడ్డి జాలారావు అర్బన్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. ఎల్ నరసింహారావు, శ్రీ ఎ. సత్యనారాయణ, శ్రీ పి. మోహన్‌రావు, వి. సత్తిరాజు (విద్యార్థులు) ప్రసంగించారు. శ్రీ జి. అప్పారావు వందన సమర్పణ చేశారు.

రాజమండ్రి మునిసిపల్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ కమిటీకి ఎన్నికలు

కాకినాడ అక్టోబరు 21— రాజమండ్రి మునిసిపల్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ కమిటీకి ఈ కింద పేర్కొనబడిన సభ్యులుగా ఎన్నికయారు.

సర్వశ్రీ గంగాభవాని విశ్వనాథాగాణ మూర్తి ఆర్. గంగయ్య, ఆమిడిపాటి రామం, పైపర్ శాతమ్మాయి, దుర్గా బాబ్బాలు, పిల్లలపల్లి ఎర్రయ్యగారు శ్రీ మతి పరిణత పార్వతీబాయి, ఎస్ బాలమ్మ, ఎమ్ మీ ఎల్లయ్య ఎన్నిక ఎన్నికల అధికారి మునిసిపల్ కౌన్సిల్ ప్రత్యేక అధికారి శ్రీ పి. ఎస్ మూర్తి అధ్యక్షత వహించారు.

మదాసులో కవికి, గాయకునికి సన్మానం

ఆంధ్ర మహాసభ ఆధ్వర్యాన నాటికల ప్రదర్శన పోటీలు

మద్రాసు, అక్టోబరు 21— దసరా ఉత్సవాల సందర్భంగా ఇటీవల చెన్నపురి ఆంధ్ర మహాసభవారు డాక్టర్ పి. వి. రాజమన్నార్ అధ్యక్షతన విద్వాన్ విశ్వంగారికి కవి సన్మానం చేశారు.

శ్రీ దాశరథి శ్రీ పాలగుమ్మి పద్మరాజు విద్వాన్ విశ్వం 'ఒకరాయి' 'పెన్నేటిపాట' కావ్యాల వైశిష్ట్యాన్ని పోవనత్తిరంగా వివరించారు. "నా హృదయం" కవి హృదయ ప్రకటనకు మచ్చుతునక అని వారు ప్రశంసించారు.

మాటలను వడుపగా పేర్చడమే కవిత్వమన్న భావం ప్రబలంగా ఉన్న ఈ రోజులలో పాఠకుల్ల మేలు కలయికను కవితారంగంలో సాధించిన విద్వాన్ విశ్వంగారిని మహాకవి అని అనవచ్చునని డాక్టర్ దుర్గా రాధాకృష్ణశర్మ అన్నారు.

మహాకవి గౌరవ కార్యదర్శి శ్రీమతి కమలాదేవి సభ్య ఎన్నికల్ని సమర్పించారు.

ప్రత్యేక దంపతి దర్శకులు శ్రీ వి. ఎస్. రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక గాయకులు శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావును కూడా వీడు సన్మానించారు శ్రీ దాశరథి, శ్రీ పద్మరాజు, గాయకులు శ్రీ వి. వి. శ్రీనివాసి. గాయని శ్రీమతి ఎ. అనసూయాదేవి ప్రభృతులు ఘంటసాలవారి గానశక్తిని ప్రశంసిస్తూ ప్రసంగించారు. సన్మానపత్రాన్ని సమర్పించారు.

నాటికల పోటీలు

ఈ సందర్భంగా నాటికల ప్రదర్శన పోటీలలో కొమ్మూరు వారి 'బంగారు పాప'కు మొదటిబహుమతి, మద్రాసువారి 'హావలా'కు రెండవ బహుమతి లభించాయి.

మద్రాసువారి 'హారన్' లో గంగూరి పాత్రధారి శ్రీ ఎం. సుబ్బారావు ఉత్తమ నటుడుగా. టి. నగరేశ్వరి 'హావలా' నాటికలో కనకయ్య పాత్రధారి శ్రీ యోగానందం రెండవ నటుడుగా ఎన్నికయారు.

'హావలా'లో 'దెవుడమ్మ' పాత్రధారి కృష్ణవేణి ఉత్తమ నటిగా. 'హారన్'లో మక్కెమ్మ పాత్రధారి లీలాకుమారి రెండవ నటిగా ఎన్నికయారు.

'బంగారు పాప'లో బంగారు పాపగా నటించిన బేబి రాజమణి ఉత్తమ నటనకు ప్రత్యేక బహుమానం ఇచ్చారు.

డాక్టర్ ఎం. ఎస్. గిరి, డాక్టర్ గద్దె రామదేవమూర్తి, శ్రీ కె. వి రామ బంధువ్ వ్యాయ విశ్లేషణలుగా వ్యవహరించారు

బహుమతులను శ్రీ బి ఎస్. రెడ్డి ప్రదానం చేశారు.

పెద్దాపురం మునిసిపల్ కౌన్సిల్ కార్యవర్గం ఎన్నిక

పెద్దాపురం, అక్టోబరు 21— తూర్పు గోదావరిజిల్లా పెద్దాపురంపురపాలకసంఘం ప్రత్యేకసమావేశం మొన్నమునిసిపల్‌కౌన్సిల్ చైర్మన్ శ్రీ మిన్నుస్వామి రామారావు అధ్యక్షతన జరిగినది.

సమావేశంలో శ్రీ యు తులు జోగా పెంటయ్య, సాగా పెద సత్తిరాజు, పుప్పాల వెంకటస్వామి పురపాలక సంఘం కార్యనిర్వాహకవర్గం సభ్యులుగా ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు.

చైర్మన్-చైర్మన్ శ్రీ చల్లా రామారావు వందన సమర్పణం చేశారు.

సత్యవేడు సమితిచే ఇటుకల పరిశ్రమ

3 లక్షల వ్యయంతో స్థాపనకు తీర్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) కాళహస్తి, అక్టోబరు 21—

మూడు లక్షల రూపాయల వ్యయంతో ఇటుకల పరిశ్రమను. రు. 25 వేలలో అల్యూమినియం సంచుల తయారీ పరిశ్రమను నెలకొల్పవలెనని చిత్తూరు జిల్లా సత్యవేడు పంచాయతీ సమితివారు మొన్న తీర్మానించారు.

సత్యవేడు సమితి ప్రజల పర్యవసర్య సమావేశం ప్రెసిడెంటు శ్రీ ఇ. చెంగోపాల రెడ్డి అధ్యక్షతన జరిగినది.

వేంపాకం, కొల్లడిం. సత్యవేడు పంచాయతీ భవనాల నిర్మాణానికి 50 శాతం మ్యాచింగ్ గ్రాంటుతో, టేలా సరిపత్తువారికి కొలుపూ వీడు తీర్మానించారు

సమితి సాధారణ నిధులనుంచి హరిజనుల అభివృద్ధికి 15 శాతం గిరిజనుల అభివృద్ధికి మూడు శాతం, శిశు క్షేమ సంక్షేమ కార్యక్రమాలకు అయిదు శాతం ప్రకారం కేటాయించారు.

దుస్తుల పంపిణీ

సమితి ఆధ్వర్యాన పోవర్ వెల్ఫేర్ ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు బాలురకు అయింతి పంచర్యంగా సమితి అధ్యక్షులు శ్రీ వేణుగోపాలరెడ్డి ప్రభుత్వం మంజూరు చేసిన దుస్తులను పంచారు

జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ నర సింహారావు. "ఆంధ్రజ్యోతి" విలేకరి శ్రీ పి. ఈశ్వరయ్యపేట వి. డి. ఓ శ్రీ భగయ్య ప్రభుత్వం హరిజన విద్యార్థులకు, హరిజనులకు చేస్తున్న సహాయ కార్యక్రమాలను వివరించారు.

ఎస్. ఇ. ఓ. శ్రీ మహాంతయ్య వందన సమర్పణతో సభ ముగిసినది.

భూమిరెడ్డి పల్లెకు రోడ్డు

కాళహస్తి, అక్టోబరు 21— చిత్తూరు పంచాయతీ సమితికి చెందిన భూమిరెడ్డిపల్లెను రాయలసీమ అభివృద్ధి పథకం కింద రు 61 వేలను రోడ్డు వేయుటకు మంజూరుచేశారు. ఆ గ్రామం నంబర్ కాలువను దాగుచేయడానికి కూడా రు 31 వేలను మంజూరు చేశారు.

భూమిరెడ్డిపల్లె పంచాయతీ భవన నిర్మాణానికి జిల్లా పరిషత్తు మ్యాచింగ్ గ్రాంటులో ఎనిమిది వేలు మంజూరయ్యాయి.

పంచాయతీ సర్పంచ్ శ్రీ మొగిలి నాయుడు ఈ పనులను నిర్వహించి పరిశీలన ప్రజలకు అందింపవలసినదిగా సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. వి. వెంకటేశ్వరచారిని తమకు భూమిరెడ్డిపల్లెలో సన్మానం చేసిన సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

టీచర్ల సన్మానం

పరిసింగరాయకిపేటలో మొన్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ సంఘం వారు చిత్తూరు సమితి అధ్యక్షులు శ్రీ ఎస్ వి. వెంకటేశ్వరచౌదరికి, ఉపాధ్యక్షులు శ్రీ ఎ. వరదారెడ్డికి సన్మానం చేసి వీరికి పత్రాన్ని సమర్పించారు.

పాఠశాలకు పర్నిచరు, బోరునొకటర్ నాణాలను ఇవ్వవలెనని. 1980 ప్రస్తుతం ఉపాధ్యాయులను నియమించవలెనని సంఘం అధ్యాపకులను ఇస్తించవలెనని ఉపాధ్యాయులు కోరారు.

తాటాకు తెగులువల్ల చరిపైర్లకు ముప్పు

ఫలసాయం తగేసూచన

వరంగల్, అక్టోబరు 21 — ఈ ఏడాది జిల్లాలో వేసిన ఎక్కువ దిగుబడినిచ్చే వరి పైర్లకు తాటాకు తెగులుపోకి అని దెబ్బ తిన్నవి. ఈ కారణాన ఈ సంవత్సరం వండేసంట కిడుటికన్నా బాగా తగ్గేట్టు కన పడుతున్నదని రైతులు భావిస్తున్నారు.

సుమారు 31 వేల ఎకరాలలో ఎక్కువ దిగుబడి ఇచ్చే వరిరంగడాలను వేశారు. వీటి అన్నిటికి ఇందుకు తల్లినా తెగుళ్ళు వచ్చాయి. ఈ తెగుళ్ల తగ్గుముఖంపట్టే సూచనలు కనబడుతుంటే.

నల్లగొండ జిల్లాలో సుమారు 12 వేల ఎకరాలలో వేసిన వరిపైర్లకు తాటాకు తెగులు సోకింది. మరో 22 వేల ఎకరాలలో వేసిన పైర్లకు ఇంకా తెగుళ్ళు సోకాయి. తెగుళ్ళను అదుపులోకి తీసుకొని రావడానికి కేంద్రప్రభుత్వం 105 లక్షల రూపాయల మొత్తాన్ని సర్దిడి ఇచ్చారు.

ఏలేరు రిజర్వాయర్ పథకం

సత్వరమే అమలుపరచాలని మహమ్మద్ ఇస్మాయిల్ విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 21—

తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ఏలేరు రిజర్వాయర్ పథకం పాయిదా వేయబడే సూచనలు కనిపిస్తున్నాయని, కాబట్టి జిల్లాలోని ప్రజలు, లెజిస్లేటర్లు ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి వెంటనే తీసుకొనిరావాలని సామర్లకోట నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ అన్నారు.

జిల్లాలోని ప్రజలు ఈ ప్రాజెక్టుకోసం గత 20 ఎళ్ళ నుంచి ఆందోళన సాగిస్తున్నారని. ఈ రిజర్వాయరు ప్లానును సిద్ధం చేయడానికి ప్రభుత్వం 1965లోనే ఒక ప్రత్యేక శాఖను ఏర్పాటుచేసిందని. అయితే నేటివరకు ఏ విధమైన పనికూడ కనిపించలేదని ఆయన ఎత్తికా ప్రకటనలో తెలియజేశారు.

ఈ రిజర్వాయర్ నిర్మాణం పూర్తి అయితే జిల్లాలోని ఒక లక్ష 20 వేల ఎకరాలు సాగులోనికి తెచ్చుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

అయితే సంవత్సరాలు గడిచినా, అధికారులు రిజర్వాయరు నిర్మాణపరిశీలన చూపుతున్న శ్రద్ధ ప్రజల్లో ఆశ్చర్యాన్ని జిల్లాలోని ప్రజలు, ప్రత్యేకంగా పెద్దాపురం, పిఠాపురం శాసనసభ్యులు చెందిన రైతులు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు.

ఈ సంవత్సరంలోనైనా ఈ పథకాన్ని ప్రభుత్వం చేపట్టాలి. ప్రజలు, లెజిస్లేటర్లు అగ్రశ్రద్ధ వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కర్నూలులో సమాజ వికాస వారోత్సవం

కర్నూలు, అక్టోబరు 21— జనవరి నందలాల అధ్యక్షాన కర్నూలులో ఇటీవల సమాజ వికాస వారోత్సవం జరుపబడింది.

ఎదుణ బాలానంద సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. ఎస్. గుప్త ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి అధ్యక్షత వహించారు.

జిల్లా జనసంఘం శాఖాధికారి శ్రీ యస్. దొరస్వామిరెడ్డి సమాజవికాస కార్యక్రమాల ప్రాధాన్యాన్ని గురించి వివరించారు.

సమాజ పురోగతికి ప్రజల సహకారం అవసరమని జిల్లా పెద్దమరి డాక్టరు డి. పీతాంబరమూర్తి చెప్పారు.

శ్రీ ఎ సుందరరామయ్య వందన సమర్పణ గావించారు.

రాకిణాలలో సాహిత్య లహరి

కార్యక్రమం ఎన్నిక

కాకినాడ అక్టోబరు 21 — స్థానిక "సాహిత్యంహరి" సంస్థ సాహిత్యపరిషత్ సమావేశం ఇటీవల కె ఆర్. వి. కె. లైబ్రరీ హాలులో జరిగినది, డాక్టర్ కె. కృష్ణమూర్తి "సాహిత్యంహరి" కార్యక్రమాలను ప్రకటించి ప్రసంగించారు. మాతృ సంస్థకు ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

గౌరవ అధ్యక్షులు డాక్టర్ పి. వి. ఎస్. రాజు అధ్యక్షులు: శ్రీ జాకిరాజు. ఉపాధ్యక్షులు: శ్రీ రామకృష్ణ తిరగ్వాల

కార్యదర్శి: శ్రీ పి. శ్రీహరిరావు సహాయ కార్యదర్శి: శ్రీ ఆర్. వి. పామయ్యలు కోశాధికారి: శ్రీ కె అమ్మిరాజు

సభ్యులు: శ్రీమతి ఆదిలక్ష్మి వార్వతి, శ్రీ సుజులు సోమంచి సూర్యనారాయణమూర్తి, శ్రీ పి. పద్మయ్య, పి. వి. సుబ్రహ్మణ్యం, శ్రీ కృష్ణమూర్తి రావు, ఆకెళ్ళ ఎంకట్రావు.

"అధిక దిగుబడి వంగడాలను రైతులు వినియోగించాలి"

శ్రీకాకుళం కలెక్టర్ సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, అక్టోబరు 21— వీటి పాడి పంట సౌకర్యాలను అనుగుణంగా రైతులు వండలు పండించాలని, అధిక దిగుబడివంగడాలను రైతులు వినియోగించాలని, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీ బి. ఎస్. యుగంధర్ ఇరిగేషన్ మహాసభలో ప్రసంగిస్తూ అన్నారు.

3 29 000 హెక్టార్ల భూమి పండిగా, 41,000 హెక్టార్ల భూమిలో మాత్రమే అధిక దిగుబడి వంగడాలను వేస్తున్నారని, రైతులకు సహాయం చేయడానికి బ్యాంకులు సిద్ధంగా వున్నాయని. రైతులు ఎలక్ట్రిక్ మోటార్లు ఇరిగేషన్ పంపులను నెలకొల్పుకొనవచ్చునని ఆయన చెప్పారు.

రైతులలో శ్రద్ధ పెంచినందువలన ప్రతి డ్రైపులో ఇరిగేషన్ సౌకర్యాల అభివృద్ధికై కోటాయిందిన లక్ష రూపాయలను వినియోగించలేదని అయిన తెలియజేశారు.

శ్రీ ఎస్.టి.వి.వి. హార్టాదాద్యులు కలెక్టరుకు స్వాగతం పలికారు.

శ్రీకూర్మం సర్పంచ్ శ్రీ అప్పలాచార్యులు వందన సమర్పణ కావించారు.

ఎస్. వి. డి.కి అభినందనలు

కాకినాడ, అక్టోబరు 21— ఆంధ్ర ప్రదేశ్‌లో ఎస్. వి. డి వారు కాంగ్రెస్ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా స్థానిక పౌర కాంగ్రెసు కార్యకర్తలు మిఠాయిలను పంచారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల్ని అభినందిస్తూ వారు సందేశం పంపారు.

వరంగల్లు మునిసిపల్ కౌన్సిల్ ఉదారత

హైదరాబాద్ బాధితులకు అయిదు వేలు మంజూరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

వరంగల్ అక్టోబరు 21— స్థానిక పురపాలక సంఘం ప్రత్యేకసర్వసభ్య సమావేశం ఇటీవల చయిర్మన్ శ్రీ పి. అమరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగినది.

హైదరాబాద్ పరదేశరితుం వరదాయం అయిదువేలరూపాయలనుమంజూరు చేసినదీనిని ముఖ్యమంత్రి నిధికి ఎంపవడానికి సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

పురపాలక సంఘం ఎగ్జిక్యూటివ్ కమిటికి శ్రీయుతులు నిర్మల లక్ష్మీనారాయణ పరిమళ్ళ పర్యయ్య, అడవాల సత్యనారాయణ, హన్మకొండ అప్పలయ్య, గోపి శివన్ లాహోటి, మార్గం ముత్తలింగం, చిలకా వరసయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

పాలిటెక్నిక్, హైస్కూల్

వరంగల్లు. అక్టోబరు 21— ఇటీవల స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్, టెక్నికల్ హైస్కూల్ వార్షిక సమావేశం పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. ఆర్. ఎ. గిరిధరరావు అధ్యక్షతన జరిగినది.

వార్షిక సమావేశాన్ని వరంగల్లు ప్రాంతీయ మానరింపెండింగ్ ఇంజనీరు శ్రీ కె. వి. సుబ్బారావు ప్రారంభిస్తూ దేశంలో సాంకేతిక విద్యలో వల్లభ్రద్రులైన వారు ఎంతో మంది ఉద్యోగాలులేక పున్నారని వారు ఉద్యోగాల కొరకై వేచివుండడానికి బదులు పరిశ్రమలలో భాగస్వాములు కావలెనని సూచించారు.

విద్యార్థి యూనియన్ అధ్యక్షులు శ్రీ బి గట్టయ్య తొలుత స్వాగతం పలికారు.

ఉపాధ్యక్షులు శ్రీ టి. శంకరయ్య యూనియన్ నివేదికను చదివారు.

శ్రీమతి కె. వి. సుబ్బారావు వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను పంచారు.

శ్రీ పేలు మాధవ్ ధన్యవాదకరణ చేశారు.

తెలంగాణా విద్యార్థులచే స్కూళ్ళ బహిష్కరణ

హైదరాబాద్, అక్టోబరు 21— ఈ నెల 23 వ తేదీన విద్యార్థులు తరగతులను బహిష్కరించాలని, యస్, యస్. సి. విద్యార్థుల కార్యాచరణ సమితి నిర్ణయాన్ని హర్షిస్తూ విద్యార్థుల కార్యాచరణ సమితి క

త్వరలో రష్యాచే రోదసీ కేంద్రం ప్రయోగం

బాలింగటన్. అక్టోబర్ 21— మానవునికి కూడిన రోదసీ కేంద్రాన్ని సమీప భవిష్యత్తులో ప్రయోగించడానికి సోవియెట్ యూనియన్ పథకం వేసినట్లు సోవియెట్ రోదసీ యాత్రికుడు యెన్న ఇక్కడి తెలిపుతోంది.

రష్యా రోదసీ యాత్రికులు అనరల్ ఆండ్రియానికోలయేవ్. విటాలి సెవాస్టియనోవ్‌లు ఎగ్జిలం అనురికాలో పర్యటిస్తున్నారు.

ఈ ఇద్దరు రోదసీ యాత్రికులు ఈ సంవత్సరంలో సోయుజ్-9 నౌకలో 18 కోటలు పాటు రోదసిలో గడిపారు.

అయితే. తండ్రిగారికి మానవరహిత రాకెట్లు పంపించాలని రష్యా భావించడం లేదని వారు ఎన్. ఎ. ఎస్. ఎ పత్రికా గోష్ఠిలో తెలియజేశారు.

ప్రపంచంలో కెల్ల ఎత్తయిన భవనం

న్యూయార్క్. అక్టోబర్ 21 — ప్రపంచంలో కెల్ల ఎత్తయిన భవనమన్న ఖ్యాతిని న్యూయార్క్ ఎంపైర్ స్టేట్ భవనం నిన్నటికా కోల్పోయింది.

ప్రపంచ వాణిజ్య కేంద్రం భవనం ఆ స్థానాన్ని ఆక్రమించింది

న్యూయార్క్ మాన్ హాటన్‌లో అది నిర్మించబడిన 40 సంవత్సరాల క్రితం నిర్మించబడినది 1250 అడుగులు, 102 అంతస్తుల ఎంపైర్ స్టేట్ భవనంకంటె నంద అడుగులు ఎత్తుగా మైనది.

ఎంపైర్ స్టేట్ భవనానికి రెండు మైళ్ళదూరంలో వున్న ఈ కొత్త భవనం ఎత్తు 1350 అడుగులు దానిలో 110 అంతస్తులున్నాయి.

తంజావూరు కలెక్టరు శ్రీ టి. వి. అంబోవీ తమిళిల్లాలో పెరుగాయి దాన్యం దరలు పడిపోలేదని ప్రకటించారు.



క్రీడాభిరామం

మహారాష్ట్ర, మైసూరు జట్టుమధ్య మ్యాచ్ డ్రా

జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో మొదటి లెగ్ సెమీ ఫైనల్స్ ఫలితం

అండర్. అక్టోబర్ 21— జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీలో మొదటి లెగ్ సెమీఫైనల్ మ్యాచిలో మహారాష్ట్ర జట్టు మైసూరు జట్టుతో ఆట డ్రా చేసింది.

ఆట అర్ధభాగం అయేటప్పటికి ఒక్క గోల్ కూడా చేయని మహారాష్ట్ర ఓటమి భారమని అనుకుంటున్న సమయంలో ఆట ఇంకా తొమ్మిది నిమిషాలకు పూర్తి అవుతుండగా రెండు గోల్స్ చేసి ఆటను సమం చేయగలిగింది.

మొదటి నుంచి కూడా కొంత ఆధిక్యంలో వున్న మైసూరు జట్టు ఆట గెలవలేకపోవడం ఒక రకంగా దురదృష్టకరమనే చెప్పాలి.

ఆట 81వ నిమిషంలో రోదా చేసిన గోలుతో మహారాష్ట్ర జట్టుకు ఒక రకమైన ఆశ చిగురించింది ఒక నిమిషం కూడా గడవకుండానే అమర్ బహదూర్ రెండవ గోల్ చేసి తమ జట్టును ఓటమినుంచి కాపాడాడు.

కేరళ, హైదరాబాద్ ఇంటర్ స్కూల్ క్రికెట్ మ్యాచి

మద్రాసు, అక్టోబర్ 21—దక్షిణమండలం ఇంటర్ నేటి స్కూల్ క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీలో ఆట మొదటి రోజు ముగిసిన నిన్న హైదరాబాద్ జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో తొమ్మిది వికెట్ల నష్టానికి 276 పరుగులు చేశారు. ఈ స్కోరు కుప్పధాన కారకులు అజామత్ అలీ (57), నరేంద్రరావ్ (81). వెంకటమూర్తి (30—నాట్ అవుట్). కేరళజట్టులోని ఎడిన్ (81) పరుగులకు అయిదు వికెట్లు తీసుకున్నాడు.

మైసూరు మద్రాసు జట్ల మధ్య జరుగుతున్న సరోకమ్యాచ్‌లో మైసూరు జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 42 పరుగులకే ఆలౌట్ అయింది. మద్రాసుజట్టు దీనికి సమాధానంగా 55 పరుగులు చేశారు. నిన్నటి ఆట ముగిసే సమయానికి మైసూరు జట్టు తమ రెండవ ఇన్నింగ్స్‌లో ఒక వికెట్టు నష్టానికి 15 పరుగులు చేసింది.

మైసూరు మొదటి ఇన్నింగ్స్‌లో ఆశోక తంబ్యూనామి 10 పరుగులకు అయిదు వికెట్లు తీసుకోగా పరాజీ ఇబ్రహీమ్ 15 పరుగులకు మూడు వికెట్లు తీసుకొన్నాడు.

ఆసియన్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్స్

మనిలా. అక్టోబర్ 21— ఇక్కడ జరుగుతున్న ఆసియన్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్స్ ఫైనల్ మ్యాచిలో ఫిలిప్పీన్స్ జట్టు జపాన్ జట్టును ఓడించి ట్రోఫీని గెల్చుకున్నది.

ఫిలిప్పీన్స్ 84 పాయింట్స్ చేయగా జపాన్ 81 పాయింట్స్ చేసింది.

ఫాదర్ దేవయ్య మెమోరియల్ బాస్కెట్‌బాల్ పోటీలు

విజయవాడ. అక్టోబరు 21— ఇక్కడ ఆంధ్ర లయోలా కాలేజి వద్ద జరుగుతున్న దేవయ్య మెమోరియల్ టోర్నమెంట్స్ ఫైనల్స్‌లో మద్రాస్ లయోలా కాలేజి జట్టు మద్రాసు క్రిస్టియన్ కాలేజి జట్టుమీ 75 53 పాయింట్ల తేడాతో ఓడించింది.

వాలీబాల్ మ్యాచిలో మద్రాస్ లయోలా కాలేజి జట్టు చిరాల వి. ఆర్. ఎస్. వై. ఆర్. ఎస్. కాలేజి జట్టును 15-10, 15-7, 15-5 స్కోరుతో ఓడించింది.

రాజస్థానులోని గంగానగర్ జిల్లాలోగల హనుమాన్‌ఘర్ కేంద్ర వ్యవసాయక్షేత్రం క్రిందటి సంవత్సరంలో దాదాపు 60 లక్షల మేరకు లాభాన్ని పొందినట్లు న్యూఢిల్లీలో విడుదల చేసిన అధికార ప్రకటన తెల్పుతున్నది.

అమెరికా విదేశాంగ మంత్రి రోజర్స్‌తో కొండా సమావేశం

రద్దు అయినట్లు ప్రకటన

న్యూయార్క్. అక్టోబర్ 21—ప్రెసిడెంట్ నిక్సన్‌తో జాంబియన్ ప్రెసిడెంట్ సమావేశాన్ని అమెరికా రద్దు చేయడంతో అమెరికా విదేశాంగ మంత్రి రోజర్స్ కోరికపై ఏర్పాటుచేసిన సమావేశాన్ని జాంబియన్ ప్రెసిడెంట్ కెన్నెత్ కొండా రద్దు చేశారు.

తన కార్యక్రమంలో విలియంరోజర్స్‌తో సమావేశానికి వ్యవధిలేదని కొండా అన్నారు.

ప్రెసిడెంట్ నిక్సన్‌తో ప్రెసిడెంట్ కొండా సమావేశానికి నిర్ణయించిన తేదీన జనరల్ అసెంబ్లీలో జాంబియన్ ప్రెసిడెంట్ ప్రసంగం వుండడంతో దానిని రద్దు చేయవలసి వచ్చింది.

రెండవ సన్నాహం నిరయించిన తేదీన ప్రెసిడెంట్ నిక్సన్‌కు తీరికలేదన కారణంతో వైట్‌హౌస్ రద్దుచేసింది

ప్రెసిడెంట్ కొండా అఫ్రో-ఆసియన్ దౌత్య ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రెసిడెంట్ నిక్సన్ "ఈ అవమానకరమైన ముఖాలను చూడడానికి ఇష్టపడలేదు" అని అన్నాడు.

అయితే, తాను ఈ వ్యాఖ్య పరోక్షంగా అన్నానని శ్రీ కొండా వివరించాడు.

"మానవాళి మనుగడకు తీవ్ర ప్రమాదం" — ఉథాంట్ హెచ్చరిక

న్యూయార్క్. అక్టోబర్ 21— మన్నెన్నడు లేనంతగా మానవాళికి అవసరమైన భౌతిక సంపద ఏర్పడినప్పటికి మానవ తీవ్రతకి భద్రతా రాహిత్యం ఇప్పుడున్నంతగా హెచ్చుగా ఎన్నడు లేదని సమితి కార్యదర్శి ఉథాంట్ నిన్న పేర్కొన్నాడు.

సమితి రజతోత్సవాల సందర్భంలో ఏర్పాటు చేసిన ఎడిన్బర్గ్ రౌండ్ టేబుల్ సమావేశానికి ఉథాంట్ నిన్న ప్రారంభోపన్యాసం చేస్తూ మానవాళి కీలకమైన దశకు చేరినట్లు పేర్కొనాడు.

జీవావరణం కలుషితం కావడం, అణ్వస్త్ర వినాశం మున్నగు ప్రమాదాలు వున్నాయని ఈ పరిస్థితిలో సమితి విజయవంతానికి కట్టుబడి వ్యవహరించకపోతే వర్ణనాతీతం తప్పనని ఉథాంట్ హెచ్చరించాడు.

కడచిన పది సంవత్సరాలలో వివిధ దేశాల జాతీయ ఉత్పత్తి రెట్టింపు అయినదని ఉథాంట్ తెలిపాడు

1970 జనవరి నుంచి నవంబర్ వరకు తీసికున్న ఎగుమతుల ద్వారా ఇండియా 40 కోట్ల రూపాయలు లాభం పొందినట్లు పార్లమెంటులో ప్రకటన చేసిన అధికార ప్రకటన తెల్పుతున్నది

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ. అక్టోబర్ 21—

వెండి 1 కిలోగ్రాము	630.00
10 గ్రాములు	6.35
కొబ్బరికాయలు [1000]	
విజయవాడలో	720.00
పాలకొల్లులో	690.00
అమలాపురంలో	680.00
(ధాన్యం కొత్తవి)	
అక్కుబర్లు 100 కి. గ్రా.	52.00
వెంబర్లు	—
బియ్యం	
అక్కుబర్లు (కొత్తవి) 100 కి. గ్రా	88.00
వెంబర్లు (కొత్తవి)	116.00
అపరాలు	
కందులు	120.00
మినుములు (కొత్తవి)	117.00
పెసలు (కొత్తవి)	80.00
శనగలు (దేశవాళి)	108.00
వేరుశనగకాయ	—
వేరుశనగ పప్పు	—
వేరుశనగ నూనె	440.00

25-10-70 సాయంత్రం గం. 3-00 లకు రేడియో ప్రసారం వినండి!

Printed and Published by K. L. N. Prasad at Andhra PrintersLtd., Vijayawada-2. Editor : Narla Venkateswara Rao.